భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



డ్రైనేజీ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో కార్పొరేటర్ పగుడాల శిరీష

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 9(ఆంధ్రజ్యోతి): భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని కార్పొరేటర్ పగుడాల శిరీష అన్నారు. ఈ మేరకు బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ 15వ ఫేజ్‌లో గురువారం భూగర్భ డ్రైనేజీ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలను ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో సమకూర్చుతున్నట్లు పేర్కొన్నారు. త్వరగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వీ రామ్‌ప్రసాద్, సీహెచ్ వెంకటరాజు, పి.జీవానందం, కె.శ్రీనివాస్, సత్యనారాయణ, భాస్కర్, సుశీల్, అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగుల నిరసన



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 9(ఆంధ్రజ్యోతి): విద్యుత్ ప్రైవేటీకరణను నిరసిస్తూ గురువారం కేపీహెచ్‌బీలోని కూకట్‌పల్లి డివిజన్ కార్యాలయం ప్రాంగణంలో మేడ్చల్, సైబర్ సిటీ ఉద్యోగులు నిరసన తెలిపారు. ప్రైవేటీకరణ జరిగితే సాధారణ ప్రజానీకంతో పాటు రైతులు, సంస్థ ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ప్లకార్డుల చేతబూని నినదించారు. ఇటువంటి నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు హరికృష్ణ, రామ్మోహన్, వీరేశలింగం, రాజామల్లేశం, పవర్ కోటేశ్వరరావు, యాదయ్య, బషీర్, శ్రీనివాస్‌రెడ్డి, కల్యాణి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ రోటరీ కుదింపు పనులు ప్రారంభం



పనులు జరుగుతున్న దృశ్యం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 9(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలోని రాజీవ్ రోటరీ కుదింపు పనులు ప్రారంభమయ్యాయి. వారం, పది రోజుల్లో పనులు పూర్తిచేయనున్నారు. దీంతో నెక్సస్ మాల్ ముందు వాహనాలు యూటర్న్‌తో పాటు ఆర్టీసీ బస్సులు, ఆటోస్టాండ్ వద్ద ట్రాఫిక్ జామ్ తగ్గనుంది. జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు పనులు చేపట్టారు. సుమారు రూ.11లక్షల వ్యయంతో చేపడుతున్న పనుల వల్ల ఆ ప్రాంతంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా లోపలివైపు పనిచేసిన తర్వాత బయటివైపు రింగు తొలగించనున్నారు. దీంతో ప్రస్తుతం ట్రాఫిక్ మళ్లింపు లేకుండా త్వరలోనే వాహన దారులకు మంచి జరిగేలా చూస్తున్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహం చుట్టూ కుదించిన తర్వాత రోటరీ సుందరీకరణ చేయాల్సిన అవసరం ఉంది.

గురుపౌర్ణమి వేడుకలకు ముస్తాబైన సాయిబాబా ఆలయాలు



భాగ్యనగర్ కాలనీలోని సాయిబాబా ఆలయం

కేపీహెచ్‌బీకాలనీ/ హైదర్‌నగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమిని పురస్కరించుకొని సాయిబాబా ఆలయాలను నిర్వాహకులు ముస్తాబు చేశారు. కేపీహెచ్‌బీ శ్రీసాయినగర్, రోడ్డు నంబర్-2, బాలాజీనగర్, మిత్రహిల్స్, భాగ్యనగర్, ఎన్టీఆర్ నగర్‌లోని సాయిబాబా ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఉదయం కాగడ హారతి, మధ్యాహ్న హారతి, సంధ్యా హారతి, పల్లకీ సేవ, తేజహారతి ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయాల వద్ద అన్నసమారాధన ఉంటుంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

బోనాల వేడుకలకు ఆలయాల వద్ద వసతులు కల్పించాలి



డీసీ మోహన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

చందానగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): బోనాల పండుగ సందర్భంగా హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని పలు గ్రామ దేవతల ఆలయాల వద్ద వసతులు కల్పించాలంటూ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు జితేందర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బోనాల పండుగకు తెలంగాణలో అత్యంత విశిష్టత ఉందని, ఈ వేడుకలను ఘనంగా జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆలయాల వద్ద వసతులు కల్పించాలని వినతిపత్రంలో కోరినట్లు జితేందర్ తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఐటీ దారి.. నర్సరీలకు నెలవు!



- కాంక్రీట్ జంగిల్‌లో పచ్చదనం కోసం ఆరాటం
- టెర్రస్ గార్డెన్ ఔత్సాహికులకు నర్సరీలతో ప్రయోజనం
- సందర్శకులతో నర్సరీలు కళకళ

అల్లాపూర్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కాంక్రీట్ జంగిల్‌గా తయారైన హైదరాబాద్ మహానగరంలో నర్సరీలు వెలసి నగర స్ట్రెస్‌ఫుల్ జీవితాల్లో కాస్తంత ఆహ్లాదం నింపుతున్నాయి. ఇటీవలి కాలంలో నగరంలో నర్సరీల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇంతకుముందు నగర శివార్లకు పరిమితమైన మొక్కల విక్రేయ కేంద్రాలు.. ఇప్పుడు బస్టాపుల పక్కన, అపార్టుమెంట్ సముదాయాల్లో, కాలనీల్లోనూ కనిపిస్తున్నాయి. విక్రేతలకూ గిరాకీ, ఇటు హరితాసక్తిపరులకు అందుబాటులోకి మొక్కలు రావటం ఓ 'సింబయాసిస్' అని చెప్పొచ్చు. అన్ని రకాల మొక్కలను కుండీలలో ఇమిడ్చి విక్రయిస్తూ ఉండడంతో కొనుగోలు దారులు కూడా ఇష్టపడి వాటిని కొని ఇంట్లో పెంచుకుంటున్నారు. దీంతో నగరంలోని నర్సరీలన్నీ పర్యావరణ ప్రేమికులతో కళకళలాడుతున్నాయి. అపార్టుమెంట్‌లో అద్దెకుండే వారికి పెరడు అందుబాటులో ఉండదు.. ఇలా మొక్కలను కుండీలలో పెంచుకుని బాల్కనీలు, మిద్దెల మీద తమకిష్టమైన 'నందనవనం' తయారు చేసుకుంటూ ఆహ్లాదాన్ని పొందుతున్నారు.

వెలసిన నర్సరీలు..

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలోని అయ్యప్ప సొసైటీ, గురుకుల్ తదితర ఖాళీ ప్లాట్లలో, కేపీహెచ్‌బీ నుంచి జేఎన్‌టీయూ వెళ్లే దారిలో రోడ్డు పక్కన, హైటెక్‌సిటీలో అనేక నర్సరీలు వెలిశాయి. నర్సరీలో మందార, గులాబీ, మల్లె, లిల్లీ, చామంతి, ఇలా వివిధ రకాల పూల మొక్కలే కాకుండా, తులసి, గురగుంట ఆకు, పునర్నవ వంటి ఔషధ గుణాలు కల్గిన మొక్కలు కూడా లభిస్తుండడంతో హరిత ప్రేమికులు నర్సరీలకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. ఎక్కువగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ప్రయాణించే హైటెక్‌సిటీలో పూలచెట్లు, మొక్కల నర్సరీలు ఓ విధంగా ఐటీ ఎంప్లాయిస్‌కు స్ట్రెస్ బస్టర్‌లా పనిచేస్తున్నాయి.

రెండేళ్లుగా నర్సరీ నడిపిస్తున్నా..

మాది తూర్పుగోదావరి జిల్లా, మొక్కలను అక్కడి నుంచి తెప్పిస్తాం. అయ్యప్ప సొసైటీ క్రాస్ రోడ్‌లోని ఈ నర్సరీ తెరచి రెండేళ్లయి తుంది. అంతకుముందు కూకట్‌పల్లిలో నడిపాను. గతేడాది వరకు బాగా నడిచిన వ్యాపారం ఇప్పుడు కాస్త మందగించింది. టెరెస్ గార్డెన్ ఆసక్తి గలవారు మాకు రెగ్యులర్‌గా టచ్‌లో ఉండి మొక్కలు కొనుగోలు చేస్తారు.



సుబ్రమణ్యం, నర్సరీ యజమాని

టెర్రస్ గార్డెన్‌కు వాట్సాప్ గ్రూప్..

కరోనా తర్వాత ప్రజల ఆలోచనల్లో మార్పు వచ్చింది. చాలా మంది మొక్కలను పెంచుకునేందుకు ఇష్టపడుతున్నారు. మొక్కల పెంపకానికి ఖాళీ స్థలం లేకపోవడంతో చాలా మంది టెర్రస్ గార్డెన్ వైపు మొగ్గు చూపుతున్నారు. దీనికి తోడు ఇటీవలి కాలంలో యూట్యూబ్ చానళ్ల ప్రభావం, వాట్సాప్ గ్రూపుల పుణ్యమా అని 'లైక్‌మైండెడ్ పీపుల్' గ్రూప్‌లు తయారయ్యాయి. 'సిటీ ఫర్ టెర్రస్ గార్డెన్' పేరుతో ఒక గ్రూప్ లేదా కమ్యూనిటీ నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌తో పటు విజయవాడ, తిరుపతి, వరంగల్‌లాంటి తెలుగు రాష్ట్రాల పట్టణాలే కాకుండా రాజస్థాన్, కర్ణాటక, తమిళనాడు, ఒడిషా వంటి రాష్ట్రాల్లో వలంటీర్లు సభ్యులుగా ఉన్నట్టు 'సీటీజీ' ప్రతినిధి ఒకరు తెలిపారు. మరికొందరు మొక్కలు, చెట్ల విత్తనాలను సేకరించి, వాటితో 'సీడ్ బ్యాంక్' (విత్తననిధి) నిర్వహిస్తారు. ఇలా ఎవరి దగ్గర మొక్కలు ఉంటే వారు ఆయా మొక్కకు సంబంధించిన విత్తనాలను గ్రూపులోని మిగతా వారితో పంచుకుంటారు. అందుకు ప్రతిగా తమ వద్ద లేని విత్తనాలను తెచ్చుకుంటారు.



పూల మొక్కలు కొనుగోలు చేస్తున్న హరిత ప్రేమికులు

కల్తీ కల్లు బాధితులకు పరామర్శ



నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు

హైదర్‌నగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని బుధవారం మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడగా 25 మంది ఐసీయూలో ఉన్నారని, పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. అయితే క్రియాటీన్ లెవెల్స్ 4 నుంచి 6 మధ్యలో ఉండటం ఆందోళనకరమని, ఇద్దరికి డయాలసిస్ జరుగుతుందని వైద్యులు చెప్పారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ.. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఈ సంఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాధితుల ఆచూకీ కోసం ప్రయత్నాలు..

హైదర్‌నగర్ శంషిగూడలో ఉన్న కల్లు దుకాణాలలో కల్లు తాగిన కొంతమంది అస్వస్థకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో బాధితులు ఇంకా ఉండవచ్చనే అనుమానంతో ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, రామకృష్ణగౌడ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులతో కలిసి సాయిచరణ్ కాలనీ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి రెండు మూడు రోజుల నుంచి కల్లు తాగి వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు ఉన్న బాధితులను గుర్తించి వారిని వెంటనే నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికంగా ఉన్న కల్లు దుకాణాల్లో కల్లు తాగిన కొంతమందికి అదే రోజు ఎలాంటి అనారోగ్య లక్షణాలు లేకపోయినా మరుసటి రోజు ఉదయం నుంచి అనారోగ్యానికి గురవడంతో హాస్పిటల్‌కు తరలించామన్నారు. అస్వస్థతకు గురైన రోగులకు రాష్ట్ర ప్రభుత్వం నిమ్స్‌లో ఉచితంగా వైద్యం అందిస్తుందని, కొంతమందికి అవగాహన లేకపోవడంతో తామే వారిని గుర్తించి ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, వెంకట్‌నాయక్, శివరాజ్‌గౌడ్, లక్ష్మమ్మ, శివ తదితరులు పాల్గొన్నారు.



అస్వస్థతకు గురైన వారికి అవగాహన కల్పించి ఆస్పత్రికి పంపిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ నాయకుల డిమాండ్
- కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ర్యాలీ

కూకట్‌పల్లి, జూలై 9(ఆంధ్రజ్యోతి): కేంద్రంలో ఉన్న ఎన్‌డీఏ ప్రభుత్వం కార్మికులకు నష్టం చేకూర్చేవిధంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని సీఐటీయూ, లేబర్‌సెల్, ఐఎన్‌టీయూసీ మేడ్చల్ జిల్లా నాయకులు ఐలాపూరం రాజశేఖర్, కందాడి సుదర్శన్‌రెడ్డి, భాస్కర్, ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు బాలానగర్ క్రాస్‌రోడ్డు నుంచి ఇండస్ట్రియల్ ఏరియా వరకు సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్మికచట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కనీస వేతనాల చట్టం, బోనస్ యాక్ట్ రద్దు చేసి యాజమాన్యాలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రైవేటీకరణ చేసే కుట్రలను అడ్డుకుంటామన్నారు. జీవనశైలికి అనుగుణంగా కనీస వేతనం ఉండాలని, కార్మికులు తమ రక్తాన్ని చిందించి దేశ జీడీపీ వృద్ధికోసం కృషి చేస్తున్నారన్నారు. కార్మిక శక్తిని, కార్మిక కుటుంబాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నర్సింహయాదవ్, గోపాల్, సంపత్‌కుమార్, మల్లేశ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న రాజశేఖర్, సుదర్శన్‌రెడ్డి, భాస్కర్ తదితరులు

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, జూలై 9(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి హల్ కాలనీలో రూ.4కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్ల పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హల్‌కాలనీలో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్య ఈ పనులతో తీరనుందన్నారు. ఈ పనులు పూర్తయితే హల్‌కాలనీతో పాటు కేఎంఆర్ ఎస్టేట్, పరిసర కాలనీల వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నాణ్యత ప్రమాణాలతో గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, స్థానికంగా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, దాత్రిగౌడ్, హరికృష్ణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.



సీసీ రోడ్ల పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి

కూకట్‌పల్లి, జూలై 9(ఆంధ్రజ్యోతి): ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో భాగంగా జీహెచ్ఎంసీ పీవో రాజశేఖర్ ఆధ్వర్యంలో పాపిరెడ్డినగర్‌లో మహిళా సమాఖ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. మహిళా సంఘానికి లక్ష నుంచి రెండు లక్షలకుపైగా రుణాలు అందిస్తున్నారని, మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా స్వయం కృషితో ఎదిగేందుకు ఈ రుణాలు ఎంతో ఉపకరిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఓ సుజాత, ఎంటమాలజీ ఏఈ తేజస్విని ఆర్‌పీలు రాణి, స్వాతి, స్వర్ణలత పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న మహిళా సమాఖ్య నాయకులు

డ్రైనేజీ సమస్యలకు త్వరలో పరిష్కారం

- కార్పొరేటర్ సబీహా బేగం

అల్లాపూర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పర్వత్‌నగర్‌లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ సబీహా బేగం జలమండలి గాయత్రినగర్ సెక్షన్ మేనేజర్ అనీత్‌కుమార్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సబీహా బేగం మాట్లాడుతూ.. పర్వత్‌నగర్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ పనులు పూర్తయ్యాక సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో యోగిరాజ స్వామి, సంజీవ, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పర్వత్‌నగర్‌లో పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

సీసీ రోడ్డు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

హైదర్‌నగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ కమలా ప్రసన్ననగర్ కాలనీలో రూ.25లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు బుధవారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడకుండా పనులు చేయాలని, గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆమె సూచించారు. కార్యక్రమంలో స్థానికులు నిఖిల్, వర్క్ ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి, కాలనీ అధ్యక్షుడు శేఖర్, రాము, బండప్ప తదితరులు పాల్గొన్నారు.

బీసీల సభను విజయవంతం చేయాలి



బీసీ సంఘం నాయకులకు చెక్కును అందజేస్తున్న మిర్యాల ప్రీతం

చందానగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గ బీసీ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని మిర్యాల చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిర్యాల ప్రీతం కోరారు. బీసీ సంఘం సభ నిర్వహణ కోసం చెక్కును సంఘం నాయకులకు బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల హక్కుల పరిరక్షణ కోసం ఓ వైపు పోరాడుతూనే మరోవైపు రాజ్యాధికారం కోసం అడుగులు వేయాలని సూచించారు. జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదన్నారు. బీసీలందరూ కలిసికట్టుగా ఉంటూ హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాలని, అందుకు తాను కలిసి వస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కలగణన చేపట్టి బీసీల అభ్యున్నతికి బాటలు వేసిందన్నారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీసీ కులాల సంఘం అధ్యక్షుడు బండారి రమేష్‌యాదవ్, ఉపాధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 9(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 31, వంకాయ 28, బెండకాయ 55, పచ్చి మిర్చి 65, బజ్జి మిర్చి 45, కాకరకాయ 48, బీరకాయ 48, క్యాబేజీ 18, బీన్స్ 85, క్యారెట్ 37, గోబి పువ్వు 30, దొండకాయ 45, చిక్కుడుకాయ 65, గోరు చిక్కుడు 55, బీట్‌రూట్ 28, క్యాప్సికం 70, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 26, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 28, ముల్లంగి 6-8, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 6-8, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

హైదర్‌నగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ కమలా ప్రసన్ననగర్ కాలనీలో రూ.25లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు బుధవారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడకుండా పనులు చేయాలని, గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆమె సూచించారు. కార్యక్రమంలో స్థానికులు నిఖిల్, వర్క్ ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి, కాలనీ అధ్యక్షుడు శేఖర్, రాము, బండప్ప తదితరులు పాల్గొన్నారు.



బీసీ సంఘం నాయకులకు చెక్కును అందజేస్తున్న మిర్యాల ప్రీతం

బీసీల సభను విజయవంతం చేయాలి

చందానగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గ బీసీ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని మిర్యాల చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిర్యాల ప్రీతం కోరారు. బీసీ సంఘం సభ నిర్వహణ కోసం చెక్కును సంఘం నాయకులకు బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల హక్కుల పరిరక్షణ కోసం ఓ వైపు పోరాడుతూనే మరోవైపు రాజ్యాధికారం కోసం అడుగులు వేయాలని సూచించారు. జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదన్నారు. బీసీలందరూ కలిసికట్టుగా ఉంటూ హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాలని, అందుకు తాను కలిసి వస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కలగణన చేపట్టి బీసీల అభ్యున్నతికి బాటలు వేసిందన్నారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీసీ కులాల సంఘం అధ్యక్షుడు బండారి రమేష్‌యాదవ్, ఉపాధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి స్వరూపానందేంద్ర సరస్వతి చాతుర్మాస్య దీక్ష

చందానగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి చందానగర్ వెంకటేశ్వరస్వామి దేవాలయం సముదాయంలో జూలై 10 నుంచి సెప్టెంబర్ 7 వరకు చాతుర్మాస్య దీక్ష చేయనున్నారు. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. దీక్ష సమయంలో మల్కాజ్‌గిరి, దుమ్ముగూడ, కొల్లూరు, జూబ్లీహిల్స్ సహా పలు దేవాలయాలను స్వామివారు సందర్శించనున్నారు.



డీసీ మోహన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

బోనాల వేడుకలకు
ఆలయాల వద్ద వసతులు కల్పించాలి

చందానగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): బోనాల పండుగ సందర్భంగా హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని పలు గ్రామ దేవతల ఆలయాల వద్ద వసతులు కల్పించాలంటూ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు జితేందర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బోనాల పండుగకు తెలంగాణలో అత్యంత విశిష్టత ఉందని, ఈ వేడుకలను ఘనంగా జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆలయాల వద్ద వసతులు కల్పించాలని వినతిపత్రంలో కోరినట్లు జితేందర్ తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

హైదర్‌నగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 10న ఆల్విన్‌కాలనీ డివిజన్ భూదేవిహిల్స్‌లో ఉదయం 9.30గంటలకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొంటారని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా
ప్రధాన కార్యదర్శిగా రామదాసుగౌడ్

హైదర్‌నగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌కు చెందిన రామదాసుగౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రామదాసుగౌడ్ మాట్లాడుతూ.. అందరిని కలుపుకుని పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.



రామదాసుగౌడ్



ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగుల నిరసన

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 9(ఆంధ్రజ్యోతి): విద్యుత్ ప్రైవేటీకరణను నిరసిస్తూ గురువారం కేపీహెచ్‌బీలోని కూకట్‌పల్లి డివిజన్ కార్యాలయం ప్రాంగణంలో మేడ్చల్, సైబర్ సిటీ ఉద్యోగులు నిరసన తెలిపారు. ప్రైవేటీకరణ జరిగితే సాధారణ ప్రజానీకంతో పాటు రైతులు, సంస్థ ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ప్లకార్డుల చేతబూని నినదించారు. ఇటువంటి నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు హరికృష్ణ, రామ్మోహన్, వీరేశలింగం, రాజా మల్లేశం, పవర్ కోటేశ్వరరావు, యాదయ్య, బషీర్, శ్రీనివాస్‌రెడ్డి, కల్యాణి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ మునగాల్సిందేనా?

- ఏటా ముంపు బారిన పడుతున్న జనప్రియనగర్ కాలనీ
- మధ్యలోనే నిలిచిపోయిన నాలా విస్తరణ పనులు
- ఈ ఏడాది సైతం ముంపు ముప్పు తప్పదంటున్న కాలనీవాసులు
- పట్టించుకోని అధికారులు

మియాపూర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): ముంపు సమస్యతో ప్రతి ఏటా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జనప్రియనగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని కాయిదమ్మకుంట చెరువు నుంచి గురునాథం చెరువు వరకు నాలా ద్వారా వరద నీరు, మురుగునీరు వెళ్తుంది. ఈ క్రమంలో కాయిదమ్మకుంట నుంచి జనప్రియనగర్ వరకు నాలా విస్తరణ పనులు చేశారు. జనప్రియనగర్, జనప్రియ అపార్ట్‌మెంట్స్ 1-4, డాల్ఫిన్ టవర్స్ మీదుగా సీతార హోటల్ జాతీయ రహదారి నుంచి గురునాథం చెరువులోకి వరదనీరు, మురుగునీరు వెళ్తుంది. అయితే కాలనీలకు మధ్యలో నాలా కుంచించుకుపోయింది. జలప్రియనగర్‌కు ఆనుకొని ఉన్న హేమదుర్గ అపార్ట్‌మెంట్స్‌లో నాలాపైనే పార్కులను నిర్మించారు. అపార్ట్‌మెంట్స్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించుకొని లోపలకు ఎవరూ రాకుండా సెక్యూరిటీ ఏర్పాటు చేసుకున్నారు. దీంతో వరదలు వస్తే తమ పరిస్థితి ఏంటని జనప్రియనగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది వచ్చిన వరదలకు జనప్రియ అపార్ట్‌మెంట్స్ ఫేజ్-5లోని ఇళ్లలోకి నీరు చేరడంతో ఆస్తినష్టం సంభవించిందని కాలనీవాసులు అంటున్నారు.



నాలాకు అడ్డుగా నిర్మించిన ప్రహరీ, అపార్ట్‌మెంట్, పార్కు

మధ్యలోనే నిలిచిన పనులు

వరద ముంపు సమస్య పరిష్కారం కోసం అధికారులు రూ.8కోట్లు కేటాయించారు. అయితే పనులు పూర్తి చేయడంలో మాత్రం అధికారులు విఫలమయ్యారని స్థానికులు చెబుతున్నారు. కాయిదమ్మకుంట చెరువు నుంచి జనప్రియ కాలనీ మీదుగా జనప్రియ అపార్ట్‌మెంట్స్ ఫేజ్-1 వరకు నాలా పనులు పూర్తి చేశారు. అక్కడి నుంచి ముందుకు సాగడంలేదు. హేమదుర్గ అపార్ట్‌మెంట్స్‌లో నుంచి వెళ్లిన నాలా జాతీయ రహదారి సితార హోటల్ వద్ద చిన్న పైపుల ద్వారా బయటకు వెళ్లేలా చేశారు. వర్షాకాలంలో హేమదుర్గ అపార్ట్‌మెంట్స్‌తో పాటు జనప్రియ అపార్ట్‌మెంట్స్ వాసులకు వరద భయం ఉంది. ప్రజాప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు అధికారులకు విన్నవించినా పనులు పూర్తికావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



జాతీయ రహదారి నుంచి జనప్రియ అపార్ట్‌మెంట్స్ వైపు వస్తున్న వరద నీరు

అధికారుల నిర్లక్ష్యంతోనే



నాలాకు ఇరువైపులా అపార్ట్‌మెంట్లు వెలిశాయి. వరదలు వచ్చినప్పుడు జనప్రియనగర్, అపార్ట్‌మెంట్స్ పూర్తిగా ముంపునకు గురవుతున్నాయి. నిధులు ఉన్నా నాలా విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు. అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ పరిస్థితి నెలకొంది. - వెంకటసుబ్బయ్య, జనప్రియనగర్

ఎమ్మెల్యే దృష్టి సారించాలి



నాలా విస్తరణ పనులను హేమదుర్గ అపార్ట్‌మెంట్ నుంచి జాతీయ రహదారి వరకు అసంపూర్తిగా వదిలేశారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ దృష్టి సారించి పనులు పూర్తి చేసేలా అధికారులకు ఆదేశించాలి. నాలా విస్తరణ పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి. - పునారాంచౌదరి, జనప్రియ అపార్ట్‌మెంట్ వాసి

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, జూలై 9(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి హల్‌కాలనీలో రూ.4కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్ల పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హల్‌కాలనీలో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్య ఈ పనులతో తీరనుందన్నారు. ఈ పనులు పూర్తయితే హల్‌కాలనీతో పాటు కేఎంఆర్ ఎస్టేట్, పరిసర కాలనీల వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నాణ్యత ప్రమాణాలతో గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, స్థానికంగా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, దాత్రిగౌడ్, హరికృష్ణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.



సీసీ రోడ్ల పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



మహిళలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

త్వరలో మహిళలకు వడ్డీలేని రుణాలు

- కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, జూలై 9(ఆంధ్రజ్యోతి): ప్రతి మహిళా స్వయం సహాయక సంఘాల్లో చేరాలని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. బుధవారం ఆయన శేరిలింగంపల్లిలోని తన కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్డీలేని రుణాలను ప్రభుత్వం త్వరలోనే అందిస్తుందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. వడ్డీలేని రుణాల చెక్కులను నియోజకవర్గాల వారీగా త్వరలోనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



అస్వస్థతకు గురైన వారికి అవగాహన కల్పించి ఆస్పత్రికి పంపిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

కల్తీ కల్లు బాధితులకు పరామర్శ

హైదర్‌నగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని బుధవారం మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడగా 25 మంది ఐసీయూలో ఉన్నారని, పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. అయితే క్రియాటిన్ లెవెల్స్ 4 నుంచి 6 మధ్యలో ఉండటం ఆందోళనకరమని, ఇద్దరికి డయాలసిస్ జరుగుతుందని వైద్యులు చెప్పారు. ఈ సందర్భంగా మాధవరం రంగారావు మాట్లాడుతూ.. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఈ సంఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాధితుల ఆచూకీ కోసం ప్రయత్నాలు

హైదర్‌నగర్ శంషిగూడలో ఉన్న కల్లు దుకాణాలలో కల్లు తాగిన కొంతమంది అస్వస్థకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో బాధితులు ఇంకా ఉండవచ్చనే అనుమానంతో ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, రామకృష్ణగౌడ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులతో కలిసి సాయిచరణ్ కాలనీ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి రెండు మూడు రోజుల నుంచి కల్లు తాగి వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు ఉన్న బాధితులను గుర్తించి వారిని వెంటనే నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికంగా ఉన్న కల్లు దుకాణాల్లో కల్లు తాగిన కొంతమందికి అదే రోజు ఎలాంటి అనారోగ్య లక్షణాలు లేకపోయినా మరుసటి రోజు ఉదయం నుంచి అనారోగ్యానికి గురవడంతో హాస్పిటల్‌కు తరలించామన్నారు. అస్వస్థతకు గురైన రోగులకు రాష్ట్ర ప్రభుత్వం నిమ్స్‌లో ఉచితంగా వైద్యం అందిస్తుందని, కొంతమందికి అవగాహన లేకపోవడంతో తామే వారిని గుర్తించి ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, వెంకట్‌నాయక్, శివరాజ్‌గౌడ్, లక్ష్మమ్మ, శివ తదితరులు పాల్గొన్నారు.



పర్వత్‌నగర్‌లో పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

డ్రైనేజీ సమస్యలకు త్వరలో పరిష్కారం

- కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పర్వత్‌నగర్‌లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ సబీహ బేగం జలమండలి గాయత్రినగర్ సెక్షన్ మేనేజర్ అన్వీత్‌కుమార్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సబీహ బేగం మాట్లాడుతూ.. పర్వత్‌నగర్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ పనులు పూర్తయ్యాక సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో యోగిరాజ స్వామి, సంజీవ, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు

- వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాల నాయకుల ఆరోపణ
- నాలుగు లేబర్ కోడ్‌ల బిల్లును రద్దు చేయాలంటూ నిరసన ర్యాలీ

చందానగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ బిల్లుతో కార్మికుల హక్కుల ఉల్లంఘన జరుగుతుందని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం శేరిలింగంపల్లిలో వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. చందానగర్ మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ లింగంపల్లి కూడలి వరకు సాగింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వామపక్ష, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గతంలో పోరాటాల ద్వారా కార్మిక చట్టాలు వచ్చాయని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన అనంతరం కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. కొత్త చట్టాలను వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా సమ్మెకు దిగుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూసీ, ఎంఐటీయూసీ, వామపక్ష సంఘాల నాయకులు శోభన్, కృష్ణ, చంద్‌యాదవ్, పరమేష్, రాములు, మురళి, దశరథనాయక్, నాగమణి, శ్రీలత, నీరజ, నిర్మల ఎన్‌ఎఫ్‌పీ అధ్యక్షుడు అజారుద్దీన్ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



చందానగర్‌లో నిరసన ర్యాలీ చేస్తున్న వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు

భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 9(ఆంధ్రజ్యోతి): భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని కార్పొరేటర్ పగుడాల శిరీష అన్నారు. ఈ మేరకు బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ 15వ ఫేజ్‌లో గురువారం భూగర్భ డ్రైనేజీ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలను ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో సమకూర్చుతున్నట్లు పేర్కొన్నారు. త్వరగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వీ రామ్‌ప్రసాద్, సీహెచ్ వెంకటరాజు, పి.జీవానందం, కె.శ్రీనివాస్, సత్యనారాయణ, భాస్కర్, సుశీల్, అనిత పాల్గొన్నారు.



డ్రైనేజీ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో కార్పొరేటర్ పగుడాల శిరీష తదితరులు

లఘు ఉద్యోగ భారతి నూతన కార్యవర్గం ఏర్పాటు



రైటప్... నూతనంగా ఎన్నికైన లఘు ఉద్యోగ భారతి కార్యవర్గ సభ్యులు

హైదరాబాద్ సిటీ, జూలై 9(ఆంధ్రజ్యోతి): లఘు ఉద్యోగ భారతి సంస్థ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా వసంతం వెంకటేశ్వర్లు, కందుల నరేంద్రనాథ్ దత్ ఎన్నికయ్యారు. బుధవారం నగరంలోని ఇతిహాస హోటల్‌లో జరిగిన లఘు ఉద్యోగ భారతి వార్షిక సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అఖిల భారత సంఘటన కార్యదర్శి ప్రకాష్ చంద్ర తెలంగాణ ప్రాంత లఘు ఉద్యోగ భారతి నూతన కమిటీని ప్రకటించారు. ప్రత్యేక అతిథిగా తమిళనాడు నుంచి సంయుక్త కార్యదర్శి మోహన సుందరం, సభ్యులు అనిల్, అనంత్, శ్రీధర్ రెడ్డి, తెలంగాణ సంఘటన కార్యదర్శి శివరాం, పారిశ్రామిక వేత్త మాధవీలత తదితరులు పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గాజులరామారం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : బాలయ్యనగర్, ఉషాముళ్లపూడి 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మతులు, చెట్లకొమ్మల తొలగింపు పనుల కారణంగా గురువారం ఈ కింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ చైతన్యభార్గవ్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మహదేవపురం వార్డు ఆఫీస్ లైన్, గణేష్ టెంపుల్ లైన్, మహదేవపురం చౌరస్తా, బాలయ్యనగర్, కమలమ్మకాలనీ, ఎస్ఎస్ మోటర్స్ లేన్, రావి నారాయణరెడ్డినగర్, శ్రీరామచంద్రనగర్, దేవేందర్‌నగర్, గౌతమి స్కూల్ లైన్, తహసీల్దార్ కార్యాలయం పరిసరాల్లో కరెంట్ ఉండదన్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు రోడామిస్త్రీనగర్, అలీ హాజీ మసీద్ లేన్, జహంగీర్ బస్తీ, సిక్కుల బస్తీ, ఆర్ఎస్ నగర్ లేన్, కట్టెలమండి, వల్లభాయి పటేల్ నగర్, కృష్ణవేణి స్కూల్, వివేకానందనగర్, శ్రీనివాస్‌నగర్‌ల్లో విద్యుత్‌ను నిలిపి వేస్తామని ఏఈ తెలిపారు.

కొంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో..

పేట్‌బషీరాబాద్, జూలై 9(ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా గురువారం కొంపల్లి సబ్-స్టేషన్ పరిధిలోని ఈ కింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పోచమ్మగడ్డ, హైవే రోడ్డు, సాయికృప అపార్టుమెంట్స్ శ్రీకాంత్‌రెడ్డి గోదామ్స్, వెంకటరెడ్డి గోదామ్స్, కావేరి డయోగ్నస్టిక్ కాంప్లెక్స్, శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ కొంపల్లి గ్రామం పరిసరాల్లో కరెంట్ ఉండదన్నారు. అలాగే, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫ్రెండ్స్ హోటల్, రిలయన్స్ పెట్రోల్‌బంక్, ఆర్కే ఆస్పత్రి, జీబీఆర్ క్లబ్, సాయిసిద్దార్థ ఆస్పత్రి లేన్, హైటెక్ నర్సరీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ఏఈ తెలిపారు.


సీఎం సహాయ నిధి ఎల్ఓసీని అందజేస్తున్న నర్సారెడ్డి భూపతిరెడ్డి

పేదలకు సంజీవిని సీఎం సహాయ నిధి

దుండిగల్, జూలై 9(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధి పేదలకు సంజీవిని లాంటిదని కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎంతో మంది కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది, ఆరోగ్యంగా ఉన్నారని ఆయన అన్నారు. భౌరంపేటకు చెందిన వరలక్ష్మి కుమారికి సీఎం సహాయ నిధి నుంచి రూ. 60 వేల ఆర్థిక సాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన ఎల్ఓసీని ఆయన తన కార్యాలయంలో నాయకులతో కలిసి లబ్ధిదారు కుటుంబసభ్యులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, భౌరంపేట మాజీ సర్పంచ్ యాదిరెడ్డి, మహేష్, విజయ్‌గౌడ్, అంజిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

పార్టీని నమ్ముకొని పనిచేస్తే గుర్తింపు: కూన

పేట్‌బషీరాబాద్, జూలై 9(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పని చేసే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌కు చెందిన బీజేపీ జిల్లా కార్యదర్శి అలివేలు ఆధ్వర్యంలో శ్రీశైలంగౌడ్ సమక్షంలో మహిళా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో నడుస్తున్న ప్రజాపాలన, అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో సంగీత, శోభ, సునీత, పార్వతి, వరలక్ష్మి, శిరీష, స్వప్న, కల్యాణి, విజయ ఉన్నారు.

తాగి డ్రైవింగ్ చేస్తే సామాజిక సేవ తప్పదు: సీఐ


ప్లకార్డులు పట్టుకొని ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న వాహనదారులు

పేట్‌బషీరాబాద్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనం నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడితే సామాజిక సేవ చేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు తెలిపారు. డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ముగ్గురికి మేడ్చల్ అత్వెల్లి కోర్టు శిక్షగా సామాజిక సేవ చేయాలని ఆదేశించిందన్నారు. ముగ్గురూ రెండు రోజుల పాటు సుచిత్రా చౌరస్తాలో ప్లకార్డులు పట్టుకొని ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడం, ట్రాఫిక్‌పై వాహన దారులకు అవగాహన కల్పించడం, రోడ్డుకు మరమ్మతులు చేయించడం వంటి పనులు చేయాలని కోర్టు పేర్కొందన్నారు. శిక్ష అమలులో భాగంగా బుధవారం ఉదయం సుచిత్రా కూడలిలో వాహనదారులకు ముగ్గురూ టాఫిక్‌పై అవగాహన కల్పిచడం, రోడ్డు గుంతల్లో మట్టి పోయించడం వంటి పనులు చేశారని సీఐ నాగరాజు తెలిపారు.

మద్యం మత్తులో డివైడర్‌ను ఢీకొన్న ఆటో డ్రైవర్

పేట్‌బషీరాబాద్, జూలై 9(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులోఉన్న డ్రైవర్ తన ట్రాలీ ఆటోతో రోడ్డుపై ఉన్న డివైడర్‌ను ఢీకొట్టాడు. దీంతో ఆటో ముందు భాగం అద్దం పగిలి ఎగిరి రోడ్డుపై పడ్డాడు. పోలీసు కథనం ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం సుచిత్రా చౌరస్తా నుంచి మేడ్చల్ వైపు వెళ్తున్న ట్రాలీ ఆటో (టీఎస్08 యూఎల్ 8863) డ్రైవర్ మార్గం మధ్యలో మల్నాడు హోటల్ సమీపంలో జాతీయ రహదారి-44 మధ్య ఉన్న ఇనుప చువ్వల డివైడర్‌ను ఢీకొట్టాడు. దీంతో ముందు భాగం అద్దాలు పగిలి డ్రైవర్ అందులో నుంచి ఎగిరి కింద పడ్డాడు. ప్రమాదం జరిగినప్పుడు అదృష్టవశాత్తూ ట్రాలీలో ఎవరూ లేరు. స్వల్ప గాయాలతో డ్రైవర్ ప్రమాదం నుంచి బయటపడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేశారు.


దివ్యాంగులకు వీల్‌చైర్స్ అందజేస్తున్న న్యూశక్తి దివ్యాంగుల సంస్థ నిర్వాహకులు

దివ్యాంగులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

నిజాంపేట, జూలై 9(ఆంధ్రజ్యోతి): న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిజాంపేటలోని డబుల్ బెడ్‌రూమ్స్ సముదాయంలోని 10వ బ్లాక్‌లో సమావేశమయ్యారు. దివ్యాంగుల సమస్యలపై ఈ సందర్భంగా చర్చించారు. వికలాంగులకు కావాల్సిన వీల్‌చైర్స్, సంక కర్రలు పంపిణీ చేశారు. న్యూశక్తి దివ్యాంగుల సంస్థ అధ్యక్షుడు వి. వెంకటస్వామి మాట్లాడుతూ, దివ్యాంగులకు ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. వికలాంగుల హక్కుల గురించి డబుల్ బెడ్‌రూమ్‌వాసులకు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో చిరంజీవి, నర్సింహ, రాజయ్య, కమిటీ సభ్యులు కృష్ణ, శంకర్, డేవిడ్, టైలర్ స్వామి, వేణు, శ్రీకాంత్, రాజు, దివ్యాంగులు పాల్గొన్నారు.


బాల్‌రెడ్డినగర్ నుంచి బాపూనగర్ వెళ్లే రోడ్డుపై గుంతల్లో నిలిచిన నీరు


రామకృష్ణనగర్‌లోని గాంధీ విగ్రహం వద్ద ఇదీ పరిస్థితి

రోడ్లు ఛిద్రం.. జరభద్రం!

- వరద కాలువలు కనుమరుగు
- రోడ్లపై నిలుస్తున్న వర్షంనీరు
- ధ్వంసమవుతున్న రహదారులు
- గుంతల్లో నీరు చేరి ప్రమాదాలు
- మరమ్మతులు పట్టని అధికారులు

కుత్బుల్లాపూర్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలు, బస్తీల్లోని రోడ్లు చినుకు పడితే చాలు వర్షం నీటితో అధ్వానంగా తయారవుతున్నాయి. గతంలో వర్షం నీరు చెరువులు, కుంటల్లోకి వెళ్లేందుకు వీలుగా రోడ్ల పక్కన కాలువలు ఉండేవి. నగర విస్తరణ నేపథ్యంలో ఈ కాలువలు కనుమరుగయ్యాయి. ఫలితంగా చిన్నపాటి వర్షం కురిసిందంటే చాలు నీరంతా రోడ్లపైనే నిలిచిపోతోంది. దీంతో రోడ్లు గుంతలు పడి ఛిద్రమవుతున్నాయి. వర్షం నీరు ఆ గుంతల్లో నిలుస్తుండటంతో వాహనదారులు, పాదచారులు అటుగా వెళ్లేందుకు జంకుతున్నారు. గుంతలు ఎంత లోతులో ఉన్నాయో తెలియక కొందరు ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి పడిపోతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం నీరు తరలించే కాలువలను నిర్మించడంతో పాటు రోడ్లపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


వేంకటేశ్వరనగర్‌లో గుంతల్లో నిలిచిన వర్షం నీరు

జాతీయ రైఫిల్ పోటీలకు కిషోర్ ఎంపిక



దుండిగల్, జూలై 9(ఆంధ్రజ్యోతి): జాతీయ రైఫిల్, పిస్టల్ పోటీలకు దుండిగల్ మున్సిపాలిటీలోని శంభీపూర్‌కు చెందిన వెన్నెల ఫౌండేషన్ ఛైర్మన్ కిషోర్ ఎంపికయ్యారు. గత జనవరిలో గచ్చిబౌలిలోని తెలంగాణ షూటింగ్ రేంజ్‌లో చేరి, వారణాసి సందీప్ వద్ద రైఫిల్, పిస్టల్ షూటింగ్‌లో శిక్షణ పొందాడు. జూన్ 21 నుంచి 30 వరకు గచ్చిబౌలి షూటింగ్ రేంజ్‌లో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర రైఫిల్ అండ్ పిస్టల్ పోటీల్లో సీనియర్ పురుషుల వ్యక్తిగత విభాగంలో 10, 50 మీటర్ల 22 బుల్లెట్, 50 మీటర్ల ప్రోన్ 22 బుల్లెట్ ఈవెంట్స్‌లో పాల్గొని సౌత్ జోన్ ఓపెన్ ప్రీ నేషనల్ కాంపిటీషన్‌కు అర్హత సాధించారు. 135 ఓపెన్ ఇండియా కాంపిటీషన్ రైఫిల్, పిస్టల్ ఈవెంట్లు త్రిశూల్, షూటింగ్ రేంజ్ డెహ్రాడూన్, ఈనెల 1వ నుంచి జరుగుతున్న ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున జూలై 8న సీనియర్ పురుషుల వ్యక్తిగత విభాగంలో కిషోర్ 50 మీటర్ల పిస్టల్, 22 బుల్లెట్ ఈవెంట్‌లో పాల్గొని 40 నిమిషాల్లో 30 బుల్లెట్లు కాల్చి డిసెంబర్ నెలలో ఢిల్లీలో జరగబోయే జాతీయ పోటీలకు తెలంగాణ నుంచి ఎంపికయ్యాడు. రాష్ట్రం నుంచి ముగ్గురు ఎంపిక కాగా, వారిలో కిషోర్ ఒకరు.


బీఎల్ఓలకు సూచనలు చేస్తున్న డీసీ నర్సింహ, చిత్రంలో తహసీల్దార్ సుజాత

ఓటరు జాబితా తయారీలో బీఎల్ఓల పాత్ర కీలకం

- డీసీ నర్సింహ

కుత్బుల్లాపూర్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : ఓటరు జాబితాను రూపొందించడంలో బూత్ లెవెల్ ఆఫీసర్ల (బీఎల్ఓ) పాత్ర కీలకమని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహ అన్నారు. 2026 ఓటరు జాబితా సవరణపై బీఎల్ఓలకు బుధవారం నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆయన తహసీల్దార్ సుజాతతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బూత్ స్థాయిలో కొత్త ఓటర్ల నమోదు, తప్పులను సరి చేయడం, మృతి చెందిన, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, ఒకటి కన్నా ఎక్కువ ఓట్లున్న వారి పేర్లన తొలగించడం వంటివి బీఎల్ఓలు చేయాలని అన్నారు. విమర్శలకు తావు లేకుండా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ కృష్ణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పురాతన ఇంటిని కూల్చివేస్తున్న ఎక్స్‌కవేటర్

పురాతన భవనాల కూల్చివేత

పేట్‌బషీరాబాద్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పురాతన భవనాలపై మున్సిపల్ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని మీనాక్షి ఎస్టేట్స్, పేట్ బషీరాబాద్, సుభాష్‌నగర్ డివిజన్‌లోని భాగ్యలక్ష్మి కాలనీ తదితర ప్రాంతాల్లోని పురాతన ఇళ్లను జేసీబీలతో కూల్చివేయించారు. శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలను తొలగించేందుకు ప్రజలు ముందుకు రావాలని ఈ సందర్భంగా డీసీ నర్సింహ కోరారు.


ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక నాయకులు


గండిమైసమ్మ సిగ్నల్ వద్ద రాస్తారోకో చేస్తున్న కార్మికులు

కదంతొక్కిన కార్మిక లోకం

కుత్బుల్లాపూర్ జోన్ బృందం, జూలై 9(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొని ర్యాలీలు నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

కొంపల్లి, రంగారెడ్డినగర్ పారిశ్రామికవాడల్లో..

పేట్‌బషీరాబాద్: మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా సీఐటీయూ, టీపీసీసీ లేబర్ సెల్, ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొంపల్లి, రంగారెడ్డినగర్ పారిశ్రామికవాడల్లో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కె.సుదర్శన్‌రెడ్డి, రాజశేఖర్, భాస్కర్, ఉపేందర్‌రెడ్డి, నర్సింహయాదవ్, గోపాల్, సంపత్‌కుమార్, లక్ష్మీనారాయణ, కార్మికులు పాల్గొన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట్: నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ అలీఫ్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో సీఐటీయూ ఆధ్వర్యంల కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజాసంఘాల కన్వీనర్ బి.వెంకటరామయ్య, వెంకటరాజ్యం, బాలపీర్, సంతోష్, పెంటన్న, నాగేషు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


నిజాంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

గండి మైసమ్మ చౌరస్తాలో.

దుండిగల్: సీఐటీయూ దుండిగల్ మండల కన్వీనర్ బి.లింగస్వామి ఆధ్వర్యంలో గండి మైసమ్మ చౌరస్తాలో కార్మికులు ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. సీఐటీయూ నాయకులు సత్యనారాయణ, వీరమల్లు, సత్యం, నర్సింహ, ఎల్లయ్య, సూరి, వెంకటేష్, శ్రీను, రాధ, అనిత, హంస, లలిత, పద్మ, స్వరూప, పద్మావతి, నవనీత, వందలాది మంది కార్మికులు ఉన్నారు.

జీడిమెట్ల పారిశ్రామికవాడలో..

జీడిమెట్ల: పారిశ్రామికవాడలో ఏఐటీయూసీ, సీఐటీయూ, టీయూసీఐల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్ మాట్లాడుతూ, :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌లను రద్దు చేసేంత వరకు పోరాటం ఆగదని అన్నారు. కార్యక్రమంలో ఉమామహేష్, కీలుకాని లక్ష్మణ్, ఈశ్వర్, నర్సింహారెడ్డి, స్వాతి, లక్ష్మి పాల్గొన్నారు.


జీడిమెట్ల పారిశ్రామికవాడలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ మృతి

పేట్‌బషీరాబాద్, జూలై 9(ఆంధ్రజ్యోతి): భర్తతో గొడవ జరగడంతో మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నం చేసిన ఓ మహిళ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సుభాష్‌నగర్‌కు చెందిన వరం సరిత (38)కు ఈ నెల 6వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు డబ్బుల విషయమై భర్త శ్రీకాంత్‌తో గొడవ జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన సరిత బెడ్ రూమ్‌లోకి వెళ్లి ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుంది. గమనించిన భర్త తలుపులు పగులగొట్టి ఆమెను కిందికి దించి చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న సరిత ఆరోగ్యం విషమించడంతో బుధవారం మృతి చెందింది. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

కుత్బుల్లాపూర్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని కుత్బుల్లాపూర్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని చింతల్ పరిసర ప్రాంతాల రహదారులపై వెయ్యి మందికి పైగా విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. 'ఫ్యాక్స్ నిజం వద్దు... నక్సలిజాన్ని తరిమి కొట్టాలి.. చదువుతోనే దేశాభివృద్ధి' అని నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్య పరిచారు.


చింతల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భూ ఆక్రమణలను అరికట్టాలి

నిజాంపేట, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్‌లో జరుగుతున్న భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్, ఇతర నాయకులు కుత్బుల్లాపూర్ నూతన తహసీల్దార్ సుజాతను బుధవారం మండల కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో వేల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని, ఆక్రమణలను నివారించి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా కుల, ఆదాయ సర్టిఫికెట్లను సత్వరం జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సిలివేరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాసమల్ల యాదగిరి, నర్సింహులు, నాయకులు సాబేరా బేగం, మురళి, వెంకటేష్, రాము, కిరణ్ పాల్గొన్నారు.


విద్యార్థులకు చేతి రాతపై శిక్షణ ఇస్తున్న మల్లయ్య

అందమైన చేతి రాతతో ఆత్మవిశ్వాసం

గాజులరామారం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): చేతి రాతను అందంగా రాసినప్పుడే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని గాజులరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం పాఠశాలలో జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ల్యూసిడా చేతి రాతపై వారం రోజుల పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు అకాడమీ డైరెక్టర్ మల్లయ్య తెలిపారు. ఈ శిక్షణలో 75 మంది విద్యార్థులు చేతి రాతపై పట్టు సాధించేందుకు పలు మెలకువలు నేర్పిస్తామన్నారు. విద్యార్థులు చక్కటి చేతి రాతతో విజయం సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


పనులను ప్రారంభిస్తున్న కేఎం ప్రతాప్

దర్గా ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం

కుత్బుల్లాపూర్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ హెచ్ఎంటీ కాలనీలోని గౌసే ఆజం దస్తగిరి దర్గా ప్రహరీ నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్ బుధవారం ముస్లిం పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారితో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో దర్గా అధ్యక్షుడు మహ్మద్ ఖాదర్,రియాజ్, షేక్ బాబుమియా, జలీల్ ఖాన్, గౌస్, రషీద్ పాల్గొన్నారు.


టౌన్‌ప్లానింగ్ అధికారి చాంబర్‌లో శిథిలమైన ఫ్లోరింగ్


ధ్వంసమైన మొదటి అంతస్తుకు వెళ్లే మెట్లు

పగిలిన ఫ్లోరింగ్.. శిథిలమైన మెట్లు

అధ్వానంగా టీపీఎస్ఓ చాంబర్లు

కుత్బుల్లాపూర్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల (టీపీఎస్ఓ) ఛాంబర్ల ఫ్లోరింగ్‌తో పాటు మొదటి అంతస్తుకు వెళ్లే మెట్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఫ్లోరింగ్, మెట్లకు సంబంధించిన టైల్స్ పగిలిపోయి అంధవికారంగా కన్పిస్తున్నాయి. సర్కిళ్లకు చెందిన నివాసాలు, తదితర అభివృద్ధి పనులపై ప్రణాళికలు వేసే అధికారులు వారుండే చాంబర్లను మాత్రం నాణ్యత లేకుండా తయారు చేయించడం వల్లే శిథిలమయ్యాయని కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలు ఆరోపిస్తున్నారు. మరమ్మతులు చేయించాలని అధికారులకు సూచిస్తున్నారు.